వ్యవసాయ కార్మిక సమగ్ర చట్టం చేయాలి

- ఏఐఏకేఎంఎస్ నాయకుల డిమాండ్
- అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేత


అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఖలీల్‌వాడి: వ్యవసాయ కార్మికులకు సమగ్రమైన చట్టం చేయాలని, రోజువారి కనీస వేతనం రూ. 600 పెంచాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మికుల సంఘం జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వారు అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందించారు. రామకృష్ణ మాట్లాడుతూ.. 50 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కార్మికులకు ఐడి కార్డులు అందించి, రూ.10వేల జీవన భృతి. ఇళ్ల స్థలాలు కేటాయించి కేంద్ర ప్రభుత్వం రూ. 5 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఇవ్వాలన్నారు. వ్యవసాయ రంగంలోని మహిళలకు ప్రత్యేక వసతులు కల్పించాలని, సమాన పనికి సమాన వేతనాలను అమలు చేయలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 60 లక్షల మందికి పైగా కార్మికులను ఆదుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఓట్లు వేయించుకునే యంత్రాలుగానే ఉపయోగిస్తుందని ఆయన దుయ్యబట్టారు. నాయకులు గంగాధర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సాయగౌడ్, కిషన్, రాజేశ్వర్, వడ్డెన్న, సాయిరెడ్డి, నజీర్, గంగమల్లు, అశోక్, రమేష్, లింబన్న, కిషోర్, రాములు, అఫ్రోజ్ పాల్గొన్నారు.

అర్బన్ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం

- ఎమ్మెల్యే గణేశ్‌గుప్తాకు బీజేపీ నేత ధన్‌పాల్ సవాల్


కరపత్రాలు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

సుభాష్‌నగర్: నిజామాబాద్ అర్బన్‌లో 9 ఏళ్లలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై బహిరంగ చర్చకు సిద్ధమని ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తాకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ సవాల్ విసిరారు. నగరంలోని నాగారంలో గల 10వ డివిజన్‌లో శుక్రవారం ఆయన మండల అధ్యక్షుడు పుట్ట వీరేందర్, గట్ల గంగాధర్ ఆధ్వర్యంలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ.. నిజామాబాద్ అభివృద్ధికి రూ.1500 కోట్లు ఖర్చు పెట్టి చేసిన అభివృద్ధి ఎక్కడుందో చూయించాలని ఎమ్మెల్యేను డిమాండ్ చేశారు. అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని, తేదీ, సమయం, స్థలం చెప్పాలని సవాల్ విసిరారు. ఎమ్మెల్యే గణేష్ గుప్తాకు కమీషన్లు, కబ్జాలపై ఉన్న శ్రద్ధ అభివృద్ధి మీద లేదని, బీఆర్‌ఎస్ పాలనపై ప్రజలు విసిగివేసారిపోయారని తెలిపారు. అర్బన్‌లో కాషాయ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తంచేశారు. నాయకులు కిషోర్, లక్ష్మీ, పంతులు, సాయి కిరణ్, నాగోళ్ల లక్ష్మీనారాయణ, పవన్, ఆనంద్, ప్రభాకర్, హరీష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమణపై ఫిర్యాదు

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలో స్మశాన వాటికకు వెళ్లే రోడ్డు ఆక్రమణపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు దేవాంగ అధ్యక్షుడు గంగామోహన్, ప్రధాన కార్యదర్శి రవి తెలిపారు.జక్రాన్‌పల్లిలో వారు శుక్రవారం మాట్లాడారు. జక్రాన్‌పల్లిలోని 876బై1 సర్వే నెంబర్‌లో రెండు దేవాలయాలు ఉన్నాయని తెలిపారు. తొమ్మిది కులాలకు కలిపి స్మశాన వాటిక ఉందన్నారు. ఈ స్మశాన వాటికకు వెళ్లే రోడ్డును గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆక్రమించుకుని గోడ నిర్మిస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల భవిష్యత్‌లో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటామన్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి న్యాయం చేయాలని వారు కోరారు.

నియామకం...

లయన్స్ క్లబ్ అదనపు కార్యదర్శిగా..



నిజామాబాద్‌నాగారం: లయన్స్ ఇంటర్నేషనల్ 320డీ జిల్లా అదనపు కార్యదర్శిగా కరిపే రవీందర్ నియామకం అయ్యారు. ఈమేరకు శుక్రవారం హైదరాబాద్ లయన్స్ భవన్‌లో ప్రీమియర్ క్యాబినెట్ మీటింగ్‌లో లయన్స్ గవర్నర్ వేమూరి లక్ష్మీ ఆయనకు నియామక పత్రం అందజేశారు.

మోపాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా..



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మోపాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎల్లోల్ల సాయిరెడ్డి (మోపాల్) నియమితులయ్యారు. ఈమేరకు సాయిరెడ్డి నియామకాన్ని శుక్రవారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ భూపతిరెడ్డి వెల్లడించారు. తన నియామకానికి కృషి చేసిన డాక్టర్ భూపతిరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, సీనియర్ నాయకులు ముప్ప గంగారెడ్డి, శేఖర్ గౌడ్, భాస్కర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం


సమావేశంలో మాట్లాడుతున్న ధన్‌పాల్

సుభాష్‌నగర్: రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ విమర్శించారు. నగరంలోని దుబ్బ గురడి రెడ్డి సంఘంలో శుక్రవారం సాయంత్రం మహా జన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు నూతుల శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం సబ్సిడీలు ఎత్తేసి జిల్లా రైతాంగాన్ని పూర్తిగా నిరాశపర్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీలను అమలుజేస్తే.. రాష్ట్ర రైతులకు అమలు కాకుండా మోసం చేస్తున్నారన్నారు. సబ్సిడీపై ఎరువులను కేంద్ర ప్రభుత్వం అందిస్తోందని బస్తాలపై చూయించారు. రైతులను సన్మానించారు. నాయకులు భరత్‌భూషణ్, అంతరెడ్డి హరీష్‌రెడ్డి, నరేన్, సుదర్శన్‌రెడ్డి, శక్తి కేంద్రం ఇన్‌చార్జి పంచరెడ్డి శ్రీధర్, కార్పొరేటర్ మాస్టర్ శంకర్, వినోద్ రెడ్డి, గణేష్, రాంప్రసాద్, భాస్కర్ పాల్గొన్నారు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం


శ్రీనగర్‌లో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఏసీపీ కిరణ్‌కుమార్, సీఐ సురేందర్‌రెడ్డి

నిజామాబాద్ సిటీ: నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో కీలకమని, ఆయా గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న సీసీ కెమెరాలు నేరగాళ్ల గుట్టురట్టులో ఎంతో దోహదపడుతున్నాయని నిజామాబాద్ ఏసీపీ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. నిజామాబాద్ రూరల్ మండలం శ్రీనగర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శుక్రవారం ఆయన, రూరల్ సౌత్ సీఐ సురేందర్‌రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. సీసీ కెమెరాల ద్వారా ఎంతోమంది దొంగలను పట్టుకున్నామన్నారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీస్ సిబ్బందితో సమానమని, ప్రతి గ్రామంలో తప్పనిసరిగ్గా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సర్పంచ్ ఉడుముల సురేందర్, ఎస్సై లింబాద్రి, జెడ్పీటీసీ సుమలత, ఎంపీటీసీ అంకాల నీరజ, ఉప సర్పంచ్ షేక్‌లాల్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఉన్నతస్థాయి విచారణ జరపాలి



ఖలీల్‌వాడి: భీం ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్‌పై జరిగిన కాల్పుల ఘటనపై ఉన్నతస్థాయి న్యాయవిచారణ జరిపి, దుండగులపై చర్యలు తీసుకోవాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్-బీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ పేర్కొన్నారు. నగరంలోని ధర్నాచౌక్‌లో బీఎల్ఎఫ్, భీమ్ ఆర్మీల ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. నాయకులు సంజీవ్ సనావే, లత, జిల్లా అధ్యక్ష గీతాంజలి, జ్యోతి, కవిత, కాంబ్లే మధు, శ్రీనివాస్, మైత్రి రాజశేఖర్, అశోక్ భాగ్యవన్, రాహుల్, అజయ్, రాజేందర్ ఉన్నారు.



నిజామాబాద్‌నాగారం: భీమ్ ఆర్మీ వ్యవస్థాపకుడు చంద్రశేఖర్ ఆజాద్‌పై కాల్పులు జరిపిన దుండగులను కఠినంగా శిక్షించాలని భీమ్‌ఆర్మీ జిల్లా కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు.

అన్నివర్గాల సంక్షేమమే బీఆర్‌ఎస్ ధ్యేయం


నిధుల మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే

మోపాల్(నిజామాబాద్‌రూరల్): రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. నగరశివారులోని తన నివాసంలో శుక్రవారం ఆయన పలు మండలాలకు చెందిన కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు పత్రాలను ఆయా కుల సంఘాల సభ్యులకు అందజేశారు. నాయకులు ఖాజామొయినుద్దీన్, భూమయ్య, జానీమియ్యా, చిన్నారెడ్డి, అజీమ్, అన్వర్, గౌస్, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ చైర్మన్‌ను కలిసిన రీజినల్ మేనేజర్

ఖలీల్‌వాడి: నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌ను పదోన్నతిపై హైదరాబాద్ నుంచి వచ్చిన ఆర్టీసీ రీజినల్ మేనేజర్(మెకానిక్) సరస్వతీ, ఆర్టీసీ రీజినల్ మేనేజర్(ఆపరేషన్) శంకర్‌లు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చారు. ఆర్టీసీ బలోపేతానికి కృషి చేయాలని ఆర్టీసీ చైర్మన్ వారికి సూచించారు.

ఎమ్మెల్యేకు సన్మానం

ధర్పల్లి: ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను, జెడ్పీటీసీ జగన్‌ను శుక్రవారం నగరంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ధర్పల్లి ఎంపీపీ సారిక హనుమంత్‌రెడ్డి, మండల నాయకులు సన్మానించారు. ధర్పల్లి అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ ఆర్మూర్ బాలరాజ్, సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, నాయకులు హనుమంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

అటెన్షన్ ప్లీజ్.. ప్రమాదకరంగా బోరు బావి


మంచిప్ప ప్రాథమిక పాఠశాలలో తెరిచి ఉన్న బోరు బావి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని మంచిప్ప ప్రాథమిక పాఠశాలలో మూత్రశాలల ఎదురుగా బోరు బావి ప్రమాదకరంగా ఉంది. బావికి పైకప్పు లేకపోవడంతో పిల్లలు పడిపోయే ప్రమాదముందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే బావికి పైకప్పు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి పేరు: **రామారావు, ఎంఈఓ**

ఫోన్ నంబర్ : **93922 10555**

'బీఆర్‌ఎస్ బంధుగా దళితబంధు'

- మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి
- బోర్గాం(పి)లో కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనం


మాట్లాడుతున్న డాక్టర్ భూపతిరెడ్డి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నిరుపేద దళితుల ఆర్థికాభివృద్ధి కోసం అమలుజేస్తున్న దళిత బంధు బీఆర్‌ఎస్‌బంధుగా మారిపోయిందని, ఎమ్మెల్యే రూ.3లక్షలు కమీషన్ తీసుకుంటున్నారని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ భూపతిరెడ్డి విమర్శించారు. బోర్గాం(పి)లో గల మోటాటిరెడ్డి కల్యాణమండపంలో శుక్రవారం కాంగ్రెస్ మండల కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అంతకుముందు బోర్గాం(పి) చౌరస్తా నుంచి ర్యాలీగా తరలివచ్చారు. ఈసందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ దోపిడీ పార్టీగా మారిందని, ఎమ్మెల్యేలు, సీఎం కేసీఆర్ ఆస్తులు వందల రేట్లు పెరిగిపోయాయని ఆరోపించారు. ప్రాజెక్టులను రీడిజైన్ పేరుతో నిర్మాణ వ్యయం పెంచేసి కమీషన్ దోచుకుంటుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు ఏకకాలంలో రూ.2లక్షలు రుణ మాఫీ చేస్తుందని తెలిపారు. గడపగడపకూ కాంగ్రెస్ ద్వారా గతంలో పార్టీ చేసిన కార్యక్రమాలు, అభివృద్ధిని వివరిస్తూ ప్రజలను చైతన్యపర్చాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు బస్సు ప్రయాణం ఉచితమని పీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్‌బిన్ హందాన్ పేర్కొన్నారు. కిసాన్ ఖేత్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, మండల అధ్యక్షుడు సాయిరెడ్డి, డీసీసీ ప్రధానకార్యదర్శి భాస్కర్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ కో ఆర్డినేటర్ నరేష్, నాయకులు శేఖర్ రెడ్డి, గంగారెడ్డి, చట్టి పండరి, నారాయణరెడ్డి, తిరుపతి, సుభాష్, సుధాకర్, చిన్నారెడ్డి, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

సాగునీరందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం


జక్రాన్‌పల్లిలో మాట్లాడుతున్న నగేష్‌రెడ్డి

జక్రాన్‌పల్లి: రైతులకు సాగునీరందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నగేష్‌రెడ్డి విమర్శించారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాణహిత చేవెళ్ల పథకంతో రూరల్ నియోజకవర్గానికి సాగునీరు అందిస్తామని బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చి విస్మరించిందన్నారు. మండలంలో ఎయిర్‌పోర్టు ఏర్పాటు హామీ కూడా నెరవేరలేదన్నారు. మరో ఆరు నెలల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. కిసాన్ కేత్ మండల అధ్యక్షుడు జలం గాంధీ, రిక్కల సురేష్, మాజీ ఎంపీటీసీ నర్సయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు బాలయ్య పాల్గొన్నారు.

సమాచారం..

డిచ్‌పల్లిలో గ్రూప్–4 పరీక్షకు 6 కేంద్రాలు

డిచ్‌పల్లి: టీఎస్‌పీఎస్సీ శనివారం నిర్వహించనున్న గ్రూప్–4 పరీక్షల కోసం డిచ్‌పల్లి మండలంలో 6 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో టీవీఎస్‌గోపీబాబు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల (ధర్మారం(బి)), తిరుమల నర్సింగ్ కాలేజ్ (బర్ధిపూర్), విక్టరీ హైస్కూల్ (ఏడవ బెటాలియన్), ప్రభుత్వ జూనియర్ కాలేజ్ (డిచ్‌పల్లి, ఘన్‌పూర్), తెలంగాణ మోడల్ స్కూల్/కాలేజ్, డిచ్‌పల్లి లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లో పరీక్షలకు 1944 మంది అభ్యర్థులు హాజరు కానున్నట్లు తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,450	వెండి (కిలో)	73,400
22 క్యారెట్స్	55,731	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	240
		లైవ్	180
స్కిన్‌లెస్	280	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	80	110	గాజరుగడ్డ	30	60
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	90	120
బీరకాయ	60	80	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	17	30
చిక్కుడుకాయ	100	130	గోబిగడ్డ	15	30
కాకరకాయ	50	70	గోబిపువ్వు	40	60
వంకాయ	50	70	బీట్‌రూట్	50	70
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	50	70	చామగడ్డ	30	50
కొత్తిమీర	100	130	గోరుచిక్కుడు	50	70
పుదీనా	50	70	చిక్కుడుకాయ	70	100
క్యాప్సికం	50	70			

– ఇందూరు

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	సామజవరగమన-10.50 ఎస్‌పీవై(తెలుగు)-1.30.7.30.10.30 ఈ నగరానికి ఏమైంది-4.30
స్క్రీన్-2	ఈ నగరానికి ఏమైంది -10.30.7.30 సామజవరగమన-1.20. 1030 తొలిప్రేమ(తెలుగు)-4.30
స్క్రీన్-3	తొలిప్రేమ(తెలుగు)-10.401. ఈ నగరానికి ఏమైంది-1.35 సామజవరగమన(తెలుగు)-4.30,7.30 సత్యప్రేమ్‌కీ కథ(హిందీ)-10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఆదిపురుష్(తెలుగు)3డీ- 12.00 6.40 ఎస్‌పీవై(తెలుగు) - 3.45 10.25
స్క్రీన్-2	సత్యప్రేమ్‌కీ కథ(హిందీ)- 12.00 3.10 6.20 9.30
స్క్రీన్-3	సామజవరగమన(తెలుగు)-1.10 7.10 మాయపేటిక(తెలుగు)-4.10 నారాయణ అండ్ కం(తెలుగు)-10.10
స్క్రీన్-4	ఇండియానా జోన్స్(ఇంగ్లిష్)- 12.40 4.00 10.00 లవ్ యు రామ్(తెలుగు)-7.20
దేవి	ఎస్‌పీవై(తెలుగు)
నటరాజ్	సామజవరగమన
లలితామహల్	తొలిప్రేమ -11.15 . 2.15 ఈ నగరానికి ఏమైంది - 6.15 9.15
విజయ్	ఆది పురుష్ (తెలుగు)

క్లుప్తంగా

ఓటరు జాబితా పరిశీలన



డిచ్‌పల్లి: రాబోయే ఎన్నికల దృష్ట్యా మండలంలోని అన్ని గ్రామాల్లో ఓటరు జాబితా పరిశీలన చేస్తున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ (ఎలక్షన్స్) శ్రీకాంత్ తెలిపారు. మండలంలోని అమృతాపూర్, నడిపల్లి, ఘన్‌పూర్ తదితర గ్రామాల్లో శుక్రవారం ఆయన ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాను పరిశీలించారు. ఆర్ఐ సంతోష్, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

బీజేపీ విస్తారక్ పర్యటన



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం గుండారంలో శుక్రవారం మండల బీజేపీ విస్తారక్ మురుగన్ పర్యటించారు. తమిళనాడుకు చెందిన ఆయన 7రోజుల పాటు మండలంలో అన్ని గ్రామాలలో పర్యటించి పార్టీ స్థితిగతులపై తెలుసుకుంటారు. అందులో భాగంగా శుక్రవారం గుండారం బూత్‌స్థాయిలో కార్యకర్తల పనితీరును, పార్టీ స్థితిగతులపై గ్రామంలో పర్యటించి తెలుసుకున్నారు. నాయకులు అనంత పద్మారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

న్యాయం చేయండి



ఖలీల్‌వాడి: బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై విచారణ జరిపి శేజల్‌కు న్యాయం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ డిమాండ్ చేశారు. నగరంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై విచారణ జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు రంజిత్, ఆనంద్, రాధా కుమార్ పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాలు జిల్లాల్లోనే ఏర్పాటుచేయాలి



సుభాష్‌నగర్: తెలంగాణ గురుకుల నియామక బోర్డు నిర్వహిస్తున్న టీజీటీ, పీజీటీ, జేఎల్, డీఎల్ పోటీ పరీక్షకు పరీక్ష కేంద్రాలను స్థానిక జిల్లాల్లోనే ఏర్పాటు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.జిల్లా ప్రధానకార్యదర్శి కర్క గణేష్, నగర అధ్యక్షుడు అఖూర్, తరుణ్ పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలి



సిరికొండ: సైబర్ మోసాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అపరిచితులు చేసే ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దని ఏఎస్సై బాల్‌సింగ్ తెలిపారు. మండలంలోని నారాయణపల్లె గ్రామంలో శుక్రవారం ఆయన కమ్యూనిటీ పోలీసింగ్, సైబర్ నేరాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఏఎస్సై మాట్లాడుతూ.. తెలియని ఆన్‌లైన్ లింకులను ఓపెన్ చేయవద్దన్నారు. కేజ్‌వీల్స్ ట్రాక్టర్లను తారు రోడ్లపై తిప్పవద్దన్నారు. సిబ్బంది శంకర్, జీవన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ అడ్మిషన్ విధానం రద్దు చేయాలి



సుభాష్‌నగర్: బీసీ వసతిగృహాల్లో ఆన్‌లైన్ అడ్మిషన్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గౌతం కుమార్, జన్నారపు రాజేశ్వర్ డిమాండ్‌చేశారు. ఈమేరకు వారు శుక్రవారం బీసీ సంక్షేమ కార్యాలయం ఎదుట నిరసన నిర్వహించారు. అనంతరం అధికారి శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆన్‌లైన్ అడ్మిషన్ విధానంలో మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తున్నారని, తద్వారా గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాత పద్ధతిలోనే అడ్మిషన్లు తీసుకోవాలని డిమాండ్‌చేశారు.

సంక్షిప్తం

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

జక్రాన్‌పల్లి: మండల కేంద్రానికి ఓ బాధిత కుటుంబానికి శుక్రవారం రూ.లక్ష సీఎంఆర్‌ఎఫ్ చెక్కును మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్ పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ కాటిపల్లి నర్సారెడ్డి, తలారి ప్రవీణ్, సుంకరి నన్ని పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు..

జక్రాన్‌పల్లి: మండలంలోని బాలానగర్‌లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం దాత ఎన్నారై దొండి క్రాంతికుమార్, హీరామణిల సహకారంతో విద్యార్థులకు విద్యా కమిటీ చైర్మన్ సంతోష్ బ్యాగులను పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

హాస్టళ్ల పరిశీలన

ధర్పల్లి: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో శుక్రవారం విద్యార్థి సంఘ నాయకులు పర్యటించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని అధికారులు కోరారు. నాయకులు అవుసుల రామ్, హజారి అనిల్ ఉన్నారు.

డైట్ కళాశాలలో వర్క్‌షాప్

సుభాష్‌నగర్: నగరంలోని నాగారంలోగల డైట్ కళాశాలలో శుక్రవారం మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్స్‌సెస్ అండ్ ట్రెనింగ్ వర్క్‌షాప్ నిర్వహించారు. డీఈఓ దుర్గాప్రసాద్, సీసీఆర్‌టీ డీఆర్‌పీ ప్రభాకర్, దారం గంగాధర్, గంట్యాల ప్రసాద్, కందకుర్తి ఆనంద్, డైట్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు, డైట్ విద్యార్థులు పాల్గొన్నారు.

నీటిశుద్ధియంత్రం ప్రారంభం

డిచ్‌పల్లి: మండలంలోని లింగసముద్రం ప్రభుత్వ పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్మించిన టాయిలెట్స్, గ్రామస్తుల కోసం నీటిశుద్ధి యంత్రంను శుక్రవారం నిజామాబాద్ ఏసీపీ కిరణ్‌కుమార్ ప్రారంభించారు. క్లబ్ అధ్యక్షులు సతీష్ షాహా, ప్రధాన కార్యదర్శి డాక్టర్ విశాల్ ఆకుల, ఎస్సై గణేష్, క్లబ్ సభ్యులు, సర్పంచ్ వినోద పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై ఆందోళనలు

ఖలీల్‌వాడి: కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై జూలై, ఆగస్టు నెలల్లో ఆందోళనలు నిర్వహిస్తామని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు. నగరంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో శుక్రవారం భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాల స్థానంలో 4లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మిక హక్కులను హరిస్తూ, పాలన సాగిస్తున్నదన్నారు. రాబోయే రోజుల్లో నిర్వహించే ఆందోళనల్లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపు ఇచ్చారు. జిల్లా అధ్యక్షుడు పుట్ట వరదయ్య, ఉపాధ్యక్షుడు శివరాజు, కార్యదర్శి లక్ష్మణ్, గంగాధర్, సురేష్, నారాయణ పాల్గొన్నారు.

బైక్‌తో ఢీకొట్టిన వ్యక్తిపై కేసు

సిరికొండ: మండలంలోని హుస్సేన్‌నగర్ చౌరస్తా సమీపంలో ఇటీవల ఓర్సు మెరవతి అనే వ్యక్తిని బైక్‌తో ఢీకొన్న రవిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నర్సింలు శుక్రవారం తెలిపారు. బాధితుడు తీవ్ర గాయాలతో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. బాధితుడి బావమరిది మల్లిఖార్జున్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
యం. మధుసూదన్ (ACO) : 9951027699
నిజామాబాద్ అర్బన్ & రూరల్ రాంబాబ్ : 7997958181
ఆర్మూర్ ఎ. శివ : 9848956776
బోధన్ వి. మల్లికార్జున (ACM) : 70955 23222
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899